Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక




పెట్రోలు, డీజిల్‌పై తక్షణం వ్యాట్ తగ్గించాలి

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 240, పేజీలు : 08, వెల రూ. 4 రూ/ ఆదివారం 29- 03 - 2026

## ఇరాన్ నాయకత్వాన్ని తుడిచిపెట్టేశాం.. సుప్రీం లీడర్ కూడా లేరు



- ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఆ దేశ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఆ దేశ నాయకత్వంపై మిగతా 2లో

## బెంగాల్‌లో ఉత్పత్తయ్యే ఎల్పీజీ రాష్ట్రం దాటిపోకూడదు



- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం (ఈసీ) తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం (ఈసీ) తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఎల్పీజీ సంక్షోభం నెలకొన్న తరుణంలో, మిగతా 2లో

## అమెరికాకు నరకం అంటే ఏంటో చూపిస్తాం



- అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఇరాన్ భారీ స్థాయిలో సైనిక సమీకరణ చేపట్టింది.

అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఇరాన్ భారీ స్థాయిలో సైనిక సమీకరణ చేపట్టింది. దేశవ్యాప్తంగా మిలియన్‌కు పైగా యోధులు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని మిగతా 2లో

## ఐదేళ్ల పాలనలో అవినీతి, కబ్జాలు దౌర్జన్యాలు చోటు చేసుకున్నాయి.



- అమరావతికి చట్టబద్ధత కల్పించుకునేలా అసెంబ్లీలో తీర్మానం చేసుకోవటం సంతోషకరం గత పాలకుల విధ్వంసం కారణంగా మళ్లీ 12 ఏళ్ల తర్వాత చట్టబద్ధత కోసం మాట్లాడుకోవటం దురదృష్టం కూడారాష్ట్ర విభజన చేసిన తర్వాత పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా, అమరావతికి నిధులు ఇచ్చారు.
- టబద్దత కోసం మాట్లాడుకోవటం దురదృష్టం కూడారాష్ట్ర విభజన చేసిన తర్వాత పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా, అమరావతికి నిధులు ఇచ్చారు. అలాగే వెనుకబడిన ప్రాంతాలకు కూడా ప్రత్యేక ప్యాకేజీ నిధులు, రైల్వే జోన్ లాంటి హామీలు ఇచ్చారు.

అమరావతికి చట్టబద్దత కల్పించుకునేలా అసెంబ్లీలో తీర్మానం చేసుకోవటం సంతోషకరం గత పాలకుల విధ్వంసం కారణంగా మళ్లీ 12 ఏళ్ల తర్వాత చట్టబద్దత కోసం మాట్లాడుకోవటం దురదృష్టం మిగతా 2లో

## రాజధాని అమరావతిలో నిర్మాణాలను 2028 కల్లా

# పూర్తి చేస్తాం

### రాజధాని చట్టబద్ధత తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు

### పొట్టి శ్రీరాముల ప్రాణత్యాగం వల్లే..

- మళ్లీ ఆ తప్పు జరగకూడదు
- ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై తీర్మానం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమయింది.
- దీనిపై సభలో సుమారు 4 గంటలపాటు సుదీర్ఘ చర్చ జరగనుంది.
- అమరావతికి చట్టబద్ధత తీర్మానం చేసి.. ఆ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది.
- తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత హైదరాబాద్ ను పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా చేసిన విషయం తెలిసిందే.
- ఉమ్మడి రాజధాని గడువు 2024 జూన్ 2 తోనే ముగిసింది. కానీ.. ఇంతవరకూ రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత రాలేదు.
- దీంతో రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత తీసుకొచ్చే దిశగా ఏపీ సర్కార్ అడుగులు వేస్తోంది.
- రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను శాశ్వతంగా తొలగించే యజ్ఞమని, ఈ పవిత్ర యజ్ఞంలో భాగస్వామ్యమయ్యే భాగ్యం మనందరికీ లభించిందన్నారు.
- 2014లోనే రాష్ట్రాన్ని తీరం చేర్చే బాధ్యతను ప్రజలు చంద్రబాబుకు అప్పగించారని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అమరావతిని పక్కనపెట్టి మూడు రాజధానులంటూ అయోమయానికి గురిచేసిందని గుర్తుచేశారు



ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై తీర్మానం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమయింది. దీనిపై సభలో సుమారు 4 గంటలపాటు సుదీర్ఘ చర్చ జరగనుంది. అమరావతికి చట్టబద్ధత తీర్మానం చేసి.. ఆ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత హైదరాబాద్ ను పదేళ్లపాటు ఉమ్మడి రాజ ధానిగా చేసిన విషయం తెలిసిందే. ఉమ్మడి రాజధాని గడువు 2024 జూన్ 2 తోనే ముగిసింది. కానీ.. ఇంత వరకూ రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత రాలేదు. దీంతో రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత తీసుకొచ్చే దిశగా ఏపీ సర్కార్ మిగతా 2లో

## రాష్ట్ర విభజనపై కాంగ్రెస్ బాధ్యతారాహిత్యం



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం బాధ్యతగా వ్యవహరించలేదని ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శలు చేశారు.అలాగే ఆనాటి అనాలోచిత నిర్ణయాల వల్లే నేటికీ రాజధాని కోసం కొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
- భౌగోళికంగా రాష్ట్రాలు విడిపోయినా తమ దృష్టిలో తెలుగు నేల ఎప్పుడూ ఒక్కటేనని, ఆంధ్ర – తెలంగాణ అనే భేదభావం తమకు లేదని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం బాధ్యతగా వ్యవహరించలేదని ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం లో మిగతా 2లో

## ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా

# నియంతృత్వంగా వ్యవహరించారు

### ముళ్ల కంచె వేసి పవన్ కల్యాణ్‌ను అడ్డుకున్నారు

- చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది: నాదెండ్ల మనోహర్
- రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతి, దానికి చట్టబద్ధత కల్పించే అంశంపై చేస్తున్న తీర్మానం చేసుకుని కేంద్రానికి పంపుతున్నాం
- విభజన చట్టంలో ఉన్న ఓ సాంకేతిక అడ్డంకి ఈ తీర్మానం ద్వారా తొలగిపోతుందని భావిస్తున్నాం




రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతి, దానికి చట్టబద్ధత కల్పించే అంశంపై చేస్తున్న తీర్మానం చేసుకుని కేంద్రానికి పంపుతున్నాం.విభజన చట్టంలో ఉన్న ఓ సాంకేతిక అడ్డంకి ఈ తీర్మానం ద్వారా తొలగిపోతుందని భావిస్తున్నాంరాజధాని కోసం చేసుకుంటున్న ఈ తీర్మానం మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధతతో భావితరాలకు భరోసా



- తీర్మానంతో భావితరాలకు భరోసా
- జగన్ మూడు ముక్కలాటతో సర్వనాశనం
- ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం అభినందించ దగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

అమరావతి : ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం మిగతా 2లో

## పామర్రు పోలీస్ స్టేషన్ సీసీ టీవీ ఫుటేజ్‌లు

# రిలీజ్ చేసి పోలీసులే నిరూపించుకోవాలి

### సుప్రియ దాడి చేసినట్టు ఆధారాలు చూపించండి

- నోట్ రిలీజ్ చేస్తే పోలీసుల తప్పులు ఒప్పులై పోవు
- నాది తప్పయితే క్షమాపణలు చెబుతా
- పోలీస్ స్టేషన్ సీసీ టీవీ ఫుటేజ్‌లు మీడియాకు ఇవ్వాలి
- సుప్రియ సోదరుడు దొంగతనం చేసుంటే ఆధారాలేవి?
- వీడియో ఉంటే ఎందుకు బయట పెట్టడం లేదు?
- అక్రమ కేసులతో బలహీనులను భయపెట్టడం తప్పు
- సుప్రియ కుటుంబానికి వైయస్సార్సీపీ అండగా ఉంటుంది



పోలీసుల మీద తాను అసత్య ఆరోపణలు చేసినట్టు వారు నోట్ రిలీజ్ చేసి ఊరుకుంటే సరిపోదని, నర్సింగ్ విద్యార్థిని జుజ్జువరపు సుప్రియ విషయంలో ఎలాంటి తప్పు చేయలేదని పామర్రు పోలీస్ స్టేషన్ సీసీ టీవీ ఫుటేజ్‌లు రిలీజ్ చేసి పోలీసులే నిరూపించుకోవాలని వైయస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) డిమాండ్ చేశారు. మిగతా 2లో

## అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే



- మోసంపై వద్దా అసెంబ్లీ తీర్మానం?
- అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు.
- ఈ నేపథ్యంలోనే ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిగతా 2లో

## అభివృద్ధి చేశాం కాబట్టే ఆ ప్రాంతం

# ఐదో స్థానంలో ఉంది

### అమరాతి రాజధాని బిల్లుపై ఢిల్లీకి అడుగులు

### జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు..

### ముఖ్యమైన చర్చ జరుగుతుంటే.. జగన్ బెంగళూరుకి వెళ్లిపోయారు

- అభివృద్ధి చేశాం కాబట్టే ఆ ప్రాంతం ఐదో స్థానంలో ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.
- అమరావతి చట్టబద్ధత తీర్మానంపై అసెంబ్లీ లో చర్చ సందర్భంగా 2014-19 సమయంలో జరిగిన అభివృద్ధి ఆయన కీలక విషయాలు గుర్తు చేశారు.
- ఒకప్పుడు అనంతపురం చాలా వెనుకబడి ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత క్రియా పరిశ్రమను తీసుకొచ్చామని తెలిపారు.
- కియా పరిశ్రమ రావడం వల్ల అనంతపురం ఇప్పుడు ఐదో స్థానంలో ఉందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ ద్వారా డెవలప్ మెంట్ చేశామని చెప్పారు.
- ఉత్తరాంధ్ర కు చాలా కంపెనీలను సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని గుర్తు చేశారు.
- రాజధానిగా అమరావతి ఉంటుందని 2019-24 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ చెప్పలేదా అని ప్రశ్నించారు.



అభివృద్ధి చేశాం కాబట్టే ఆ ప్రాంతం ఐదో స్థానంలో ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమరా వతి చట్టబద్ధత తీర్మానంపై అసెంబ్లీ లో చర్చ సందర్భంగా 2014-19 సమయంలో జరిగిన అభివృద్ధి ఆయన కీలక విషయాలు గుర్తు చేశారు.ఒకప్పుడు అనంత పురం చాలా వెనుకబడి ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత క్రియా పరిశ్రమను తీసుకొచ్చామని తెలిపారు. కియా పరిశ్రమ రావడం వల్ల అనంతపురం మిగతా 2లో

## ‘ ఆ ఆడియోలను నేషనల్ ఫోరెన్సిక్‌కు పంపాలి’



- దళితుల గురించి దళిత సంఘాల గురించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుపై ఫిర్యాదు చేయడానికి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు.
- అయితే దీనికి సంబంధించి కౌంటర్‌ఫైల్ ఇవ్వడానికి సీఐ బాజీలాల్ నిరాకరించారు.
- దాంతో వైఎస్సార్‌సీపీ నేతలు, సీఐ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మిగతా 2లో

## “హిట్ అండ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశము





కర్నూల్ ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్: సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు బి. లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్ నందు “హిట్ అండ్ రన్ కేసులపై శనివారం డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్” నిర్వహించడం జరిగినది. కర్నూలు, మరియు నంద్యాల జిల్లాల్లోని హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల వేగవంతమైన ప్రక్రియకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీలతో సమన్వయం చేసుకొని హిట్ అండ్ రన్ కేసుల క్లైముల వేగవంతమైన ప్రక్రియ కోసం మరియు జనరల్ ఇన్సూరెన్సుకు క్లైములను సమర్పించడం కోసం రెవిన్యూ, పోలీస్ మరియు బీమా కంపెనీలతో సమన్వయం చేసుకోవాలని అలాగే హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు లేదా వారిపై ఆధారపడిన వారికి అర్హత ప్రకారం పరిహారం చెల్లింపు జరిగేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్స్, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్, డిటి ఆర్ బి అధికారులు, డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

## “కర్నూల్ బి. క్యాంపు నందు గల మన వృద్ధుల శరణాలయాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి”





కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శనివారం బి. క్యాంపు నందు గల మన వృద్ధుల శరణాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అడిగి వారికీ అందించే భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొని సంతృప్తి వక్తం చేసారు. వృద్ధులకు నిరాశ్రయులకు ఏవైనా సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేస్తే వారి చట్ట పరమైన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఆశ్రమ నిర్వాహకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొనారు.

## ఎస్సీల సంక్షేమమే లక్ష్యం ప్రజా వినతులకు స్పందించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం

అధికారుల ఆత్మీయ స్వాగతం త్వరిత పరిష్కారాలకు హామీ.





కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : ఎస్సీల సంక్షేమమే లక్ష్యం మని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం పేర్కొన్నారు. శనివారం కర్నూలు పర్యటనలో భాగంగా స్థానిక రాష్ట్ర అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్సి కమిషన్ మెంబర్ మేకల బిక్షం వెచ్చేసి అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా.. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కమిషన్ సభ్యునికి వివరించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు సంబంధించిన భూసంబంధిత సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, విద్య, ఉపాధి వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మేకల బిక్షం , వాటిని సానుకూలంగా పరిశీలించి వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాబోయే పది రోజులలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని శాఖలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్సీల సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలు స్థితి, సమస్యలు, పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరియు కమిషన్ సమన్వయంతో పని చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇది పనిచేసే ప్రభుత్వం, పని చేసే కమిషన్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి మద్దిలేటి, తాసిల్దార్ ఆంజనేయులు, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదాం

సర్పంచ్ కోడావత్ మంగమ్మ



నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : బాలల హక్కుల పరిరక్షణకు అందరం సమిష్టిగా పాటు పడదామని అవుసలి కుంట గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు, ఎంపీడీవో జి చంద్రశేఖర్ సూచనలపై గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామ బాలల సంరక్షణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 14 సంవత్సరాలలోపు పిల్లలను పనులు చేయించకుండా బడిలో చదివించాలని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల స్వేచ్ఛ సమానత్వం భావాలతో లింగ భేదాలు లేకుండా వారిని చదువు వైపు తీసుకెళ్లి స్నేహభావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చాపల మధు, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య,జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండురంగం, ఏ ఏపీఎస్ చైర్మన్ నాగమణి, జిపిఓ ఎం శివ, వార్డు సభ్యులు మషన్న సంగిశెట్టి, గౌతం కుమార్, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమా, చెన్నమ్మ, ఆశా కార్యకర్త వరలక్ష్మి, వివో ఏ శారద, తల్లిదండ్రులు కె. స్వామి, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా “మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే ”













మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా విస్తృత తనిఖీలు.

సరైన పత్రాలు లేని 52 వాహనాలు స్వాధీనం.

41 లిక్కర్ బాటిళ్ళు సీజ్.

కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్ ‌ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు.

పత్తికొండ సబ్ డివిజన్ - హోళ గుంద పట్టణం , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ - మంత్రాలయం పట్టణం,

ఆదోని సబ్ డివిజన్ - ఆదోని తాలుకా పియస్ పరిధిలోని చిన్న పెండెకల్ గ్రామం ,

కర్నూలు సబ్ డివిజన్ - కర్నూలు నాల్గవ పట్టణ పియస్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు.

మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 196 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 350 మంది వ్యక్తులను తనిఖీలు చేశారు. 50 అనుమానితుల ఇళ్ళను తనిఖీలు చేశారు. 77 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 52 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మంత్రాలయం పియస్ పరిధిలో 41 లిక్కర్ బాటిళ్ళను సీజ్ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి , ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్'' లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కర్నూలు మహిళా పియస్ డిఎస్పీ ఉపేంద్రబాబు సిఐలు, ఎస్సైలు , ఈగల్ టీం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# “డ్రగ్స్ వద్దు బ్రో” అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన ఈగల్ ఐజి శ్రీ ఆకే రవికృష్ణ ఐపిఎస్







కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ... ఈగల్ ఐజి .

డ్రగ్స్ అనర్ధాలపై విద్యార్ధులకు, ప్రజలకు అవగాహన తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి.

పిట్ చట్టం 101 మంది పై అమలు చేసి జైల్లో పెట్టాం. ..

200 మంది పై చర్యలకు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

రాష్టంలో 849 హాట్ స్పాట్స్ గుర్తించాం.

ఆపరేషన్ వజ్రప్రహార్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ ద్వారా గంజాయి, డ్రగ్స్ ను పూర్తిగా అరికట్టేందుకు గట్టి చర్యలు చేపట్టాం.






కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఈగల్ ఐజి శ్రీ ఆకే రవికృష్ణ ఐపియస్ పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ , జి. పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ ఐజి ముఖ్య అతిథిగా పాల్గొని “ డ్రగ్స్ వద్దు బ్రో “ అనే కార్యక్రమం లో విద్యార్థులకు అవగాహన చేశారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ మీడియాతో మాట్లాడారు. కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. 70 లక్షల మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం చేరువ అయ్యేలా సంకల్పంతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అని , దేశ భద్రత గురించి , దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్ ముట్టుకోకూడదని అవగాహన ఆంధ్రప్రదేశ్ పోలీసులు, ఈగల్ పోలీసులు కలిసి ఇంపాక్ట్ ఆపరేషన్ , ఆపరేషన్ చైతన్యం ద్వారా గంజాయి సాగు ను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు.ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో ... భాగంగా విద్యాసంస్థలు, పాఠశాలల పరిసర ప్రాంతాలలో పొగాకు రహిత ప్రాంతాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ఈగల్ సైన్స్ , ఆపరేషన్ గరుడలో భాగంగా ఒరిస్సా నుండి వచ్చే గంజాయి అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టేందుకు గట్టిగా కృషి చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా రాష్టంలోని గత 12 సంవత్సరాల డేటా తో ప్రత్యేకంగా నార్కోటిక్ అఫెండర్స్ ట్రైనింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 849 హాట్ స్పాట్స్ ను గుర్తించడం జరిగిందన్నారు. డ్రోన్ సర్వేలేయన్స్ , విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు ఏర్పాటు చేశామన్నారు. పిట్ చట్టం ద్వారా డ్రగ్స్ అక్రమ రవాణాలో పాల్గొనే బ్లేడ్ బ్యాచ్ నేరస్తులను ఒక సంవత్సరం పాటు జైలులో నిర్బందించడానికి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయన్నారు. ఈ పిట్ చట్టం క్రింద 101 మందిని జైల్లో పెట్టడం జరిగిందన్నారు. ఇంకా 200 మంది పై చర్యల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. అవి కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయన్నారు. ఈ డ్రగ్స్ పెడ్లర్స్ కు గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. వీరి పై కూడా పిట్ చట్టం ను ప్రయోగిస్తామన్నారు. డ్రగ్స్ పెడ్లర్స్ డ్రగ్స్ వ్యాపారాలకు ముగింపు పలకాలని, జన జీవన స్రవంతి లో ఉండాలని, ఎట్టి పరిస్థితులలో వాటి జోలికి వెళ్ళకూడదని, వారి ఆస్తులను జప్తు చేయడానికి ఎన్ డి పి ఎస్ యాక్ట్ విస్తృతంగా ఉపయోగిస్తామన్నారు. ఎక్కడైనా మీ ప్రాంతం , పాఠశాల, కళాశాల తదితర ప్రాంతాలలో గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, గురించి తెలిస్తే ఆ సమాచారంను ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు విద్యార్థులు అందించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కణలో “డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది”, “బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు “, “డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కోంటున్న విద్యార్థులు “ అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు.

**విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు.**

ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు, డ్రగ్స్ ఎడి హరి హర తేజ, పుల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ వీర భద్ర రెడ్డి, కళాశాల హెచ్ ఓ డి డిన్ దేవకి , కర్నూలు తాలుకా సిఐ తేజమూర్తి, ఈగల్ టీం పోలీసు అధికారులు సిఐ ప్రసాద్, ఎస్సై సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి







రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు

జర్నలిస్టులకు వైద్య శిబిరాలు.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్: సమాజానికి సమాచారాన్ని చేరవేసే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సూచించారు. శనివారం కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సమాచార శాఖ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన జర్నలిస్టుల మెడికల్ క్యాంప్ ను కలెక్టర్ సందర్శించారు. మెడికల్ క్యాంప్ లో జర్నలిస్టుల కు వైద్య పరీక్షల్లో భాగంగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయి (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, సీరం క్రియాటినిన్ వంటి ముఖ్యమైన పరీక్షలను నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. నిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులకు ఆరోగ్య పరీక్షలు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రభుత్వం నిర్వహించే మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, కిమ్స్ వైద్యులు డా.ఎస్.భాను, డా.మహమ్మద్ నిహాల్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ లు, కె.ఎం.బాషా, ఆనంద్ కుమార్, పెద్ద సంఖ్యలో జర్నలిస్టు లు పాల్గొన్నారు.

యువతరం
The Voice of youth
ఆదివారం 29-03-2026

# నియోజకవర్గాల వారీగా జిడిడిపి పెంచే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించండి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**



కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్: నియోజకవర్గాల వారీగా జిడిడిపి పెంచే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళికపై నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక సిబ్బందితో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 నియోజకవర్గ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ లలో అన్ని నియోజకవర్గాలు 85 శాతం పైగా స్కోరు సాధించి గ్రేడ్ ఏ లో ఉన్నారని, అక్కడితో సంతృప్తి చెందకుండా 2026-27 సంవత్సరంలో 90 శాతం పైగా మార్కులు సాధించి గ్రేడ్ ఏం లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. స్కోరుతో పాటు డేటా ఎంట్రీని కూడా నిర్ణీత సమయంలోగా పూర్తి చేయడం చాలా ముఖ్యమని, ఆమేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర విభజన (2014) తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం వాటా పెరిగిందన్నారు. కానీ పారిశ్రామిక, సేవా రంగాల్లో వాటాలు గణనీయంగా తగ్గాయన్నారు. సేవా రంగం ద్వారా వచ్చే ఆదాయం 10% కంటే ఎక్కువ తగ్గిందని, దీనివల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడిందన్నారు. సేవా మరియు పారిశ్రామిక రంగాలు తగ్గడం వల్ల రాష్ట్ర తలసరి ఆదాయం కూడా ప్రభావితమైందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి పరిశ్రమలను స్థాపించడం, సేవా రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడం తద్వారా తలసరి ఆదాయాన్ని పెంచవచ్చని కలెక్టర్ తెలిపారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను సక్రమంగా పర్యవేక్షిస్తే, ఆటోమేటిక్ గా జిల్లా జిడిపి పెరుగుతుందన్నారు. మన జిల్లా భౌగోళిక పరిస్థితులను బట్టి చూస్తే, మనకు ఫిషింగ్, ఫారెస్ట్రీ చాలా తక్కువగా ఉన్నాయన్నారు. మనకున్నది ప్రధానంగా హార్టికల్చర్, అగ్రికల్చర్, పశు సంవర్ధక శాఖ ఈ మూడూ ఎక్కువగా ఉన్నాయన్నారు. అందువల్ల హార్టికల్చర్ మీద ఎక్కువ దృష్టి సారించాలన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది కాబట్టి జిల్లాలో హార్టికల్చర్ పెరగాలన్నారు. ప్రతి ఒక్క నియోజకవర్గ స్పెషల్ అధికారి మీ నియోజకవర్గాల్లో, మీ మండలాల్లో సంబంధిత హార్టికల్చర్ అధికారులతో మాట్లాడి, హార్టికల్చర్ విస్తరణ ఎంతవరకు ఉందో చూడాలన్నారు. మనకున్న తక్కువ వర్షపాతం, పొడి వాతావరణ పరిస్థితుల్లో మల్లె సాగును ప్రోత్సహించడం వల్ల రైతు తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. అలాగే నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో టొమాటో, ఉల్లిపాయలను ప్రోత్సహించవచ్చన్నారు. ఈ సంవత్సరం 'ఎల్ నినో' ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, వర్షాధారిత ప్రాంతాల్లో ఈ పంటలు వేయవద్దన్నారు. ఈ విధంగా ఆలోచన చేసి వ్యూహాత్మకంగా ప్లాన్ చేసుకోవాలన్నారు. అగ్రికల్చర్ కి సంబంధించి జిల్లాలో ప్రధానంగా పత్తి, కందులు, శనగలు, మొక్కజొన్న వంటి మేజర్ పంటలు ఉన్నాయన్నారు. ఇవే కాకుండా పశు సంవర్ధక శాఖ కు సంబంధించి గుడ్ల ఉత్పత్తి పర్వాలేదని, మాంసం ఉత్పత్తిలో మనం టాప్ జిల్లాల్లో ఒకటిగా ఉన్నామన్నారు. పాల ఉత్పత్తిలో మాత్రం చాలా వెనుకబడి ఉన్నామన్నారు. ఉత్పత్తిని పెంచడానికి మనం ప్రస్తుతం ఆడ దూడల ఉత్పత్తిపై దృష్టి పెడుతున్నామన్నారు. దీని కోసం శాస్త్రవేత్తలు 'సెక్స్ సార్టెడ్ సీమెన్' అనే విధానాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. దీని వల్ల భవిష్యత్తులో పాలు మరియు ఇతర ఉత్పత్తుల దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. అటవీ, మత్స్య సంపద రంగాలు మన దగ్గర చాలా తక్కువగా ఉన్నాయన్నారు. తయారీ రంగంలో ప్రస్తుతం పెట్టుబడులు ఎక్కువగా పెడుతున్నాం కాబట్టి జిల్లా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల రంగంలో హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ వంటివి ముఖ్యమైనవని, వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పి4 కి సంబంధించి లబ్దిదారుల కుటుంబాలను, మార్గదర్శకులను గుర్తించిన తర్వాత, లబ్ధిదారుల వ్యక్తిగత అవసరాలైన ఉద్యోగం, నైపుణ్యం, ఇల్లు లేదా ఇంటర్నెట్ కనెక్షన్ లాంటివి గుర్తించాలన్నారు. ఆ కుటుంబాల తలసరి ఆదాయాన్ని పెంచడానికి ఈ గుర్తింపు చాలా ముఖ్యమన్నారు. ఇందుకు గాను మార్గదర్శకులను గుర్తించడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని మార్గదర్శకులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 30వ తేదీన జిల్లా ఇన్చార్జ్ మంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి సమక్షంలో జిల్లా స్థాయిలో 'బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్' నిర్వహిస్తున్నామన్నారు. తదనంతరం స్పెషల్ ఆఫీసర్లు తమ నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధులతో చర్చించి, బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా మార్చి 30 వ తేది రాష్ట్ర స్థాయి పి4 కార్యక్రమం మధ్యాహ్నం 4:20 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. దీనికి అనుగుణంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో సిపిఓ భారతి, నియోజకవర్గ స్పెషల్ అధికారులు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డీఆర్డీఏ పిడి రమణ రెడ్డి, డిపిఓ భాస్కర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్, మంత్రాలయం టీడీపీ పార్టీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు టీడీపీ పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు

**జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ.**

కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ :సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు అని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ ఆయన జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పుట్టపర్తి నారాయణాచార్యుల జన్మదిన వేడుకలలో జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ...పుట్టపర్తి నారాయణాచార్యులు కవిగా, పండితునిగా, అవధానిగా, విమర్శకునిగా, వ్యాఖ్యాతగా, వక్తగా, అనువాదకునిగా, వాగ్గేయకారునిగా అనేక సాహిత్య ప్రక్రియలలో గొప్ప పాత్ర పోషించారు. తెలుగు సాహితీ జగత్తులో ఒక తారాజువ్వలాంటివారు. తెలుగు సాహిత్యం గర్వించదగ్గ మహోన్నత సాహితీ శిఖరం పుట్టపర్తి నారాయణాచార్యులు. అందుకే వారు వ్రాసిన రచన " శివతాండవం " లో పదాలు శివతాండవంలా ఉంటాయని , భావం శివుని సుందర లాస్యంగా ఉంటుందని ఆ కాలంలో అందరూ కొనియాడారని తెలిపారు. హృషికేశ్ లో నారాయణ ఆచార్యులను స్వామి శివానంద సరస్వతి "సరస్వతీ పుత్ర" అనే బిరుదును ప్రసాదించారు. భారత ప్రభుత్వం వీరిని "పద్మశ్రీ" బిరుదుతో సత్కరించి గౌరవించింది. ఎన్నో విశ్వవిద్యాలయాలు వీరిని గౌరవ డాక్టరేట్ తో సత్కరించాయి అని డిఆర్ఓ తెలియజేశారు. ఈ సందర్భంగా సీఈవో సెట్ కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ...పుట్టపర్తి నారాయణాచార్యులు 1914 మార్చి 28 వ తేదీ నాడు అనంతపురం వద్ద గల చియ్యేడు అనే గ్రామంలో జన్మించారు అని చిన్న తనంలోనే రామాయణ, భాగవత, భారత ఇతిహాసాలను ఆకళింపు చేసుకున్నారు , సంగీతం, భరత నాట్యం నేర్చుకొని నాటకాలలో స్త్రీ పాత్రలు పోషించారు అని 12 సంవత్సరాల వయస్సు లోనే "పెనుగొండ లక్ష్మి" అనే పద్య కావ్యం రచించారు.15 భాషలను నేర్చుకోవడమే కాకుండా వాటన్నింటిలో పాండిత్యాన్ని పొందారు , బహుభాషా కోవిదుడు, సరస్వతీ పుత్రుడు పుట్టపర్తి నారాయణాచార్యులు. వారు వ్రాసిన "శివ తాండవం" ప్రాఖ్యాతి గాంచింది అని తెలిపారు. ఈ జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... తెలుగులో వీరు వ్రాసిన కొన్ని ముఖ్యమైన గ్రంధాలు, పెనుగొండ లక్ష్మి, మేఘదూతం, షాజీ, గాంధీ ప్రస్థానం, క్రాంతి సందేశం మొదలైనవి అని, సంస్కృతంలో వీరు వ్రాసిన "త్యాగ రాజ స్వామి సుప్రభాతం" చాలా ప్రసిద్ధి చెందింది అని, ఆంగ్లంలో "లీవ్ ఇన్ ది విండ్", "ది హీరో" వంటివి ప్రఖ్యాతి చెందినవి. పర్షియన్ భాషలో కూడా వీరికి చక్కని ప్రావీణ్యముంది అని కడపలో శ్రీ రామకృష్ణా హైస్కూల్ లో తెలుగు పండిట్ గా పనిచేసి పదవీ విరమణ పొందారు అని తెలియజేశారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ , సెట్ కూర్ , టూరిజం శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లపై తీర్పు పట్ల ఆందోళన

**సి యమ్ పి పార్టీ .**

**రివ్యూ చేసి, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టాలి.**

అనకాపల్లి ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్: ప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లు మరియు మత మార్పిడి అంశంపై ఇచ్చిన తాజా తీర్పుపై సి యమ్ పి పార్టీ రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు .శనివారం ఉదయం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా డి శ్రీనివాస్ మాట్లాడుతూసుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంద ని, రిజర్వేషన్లను మతంతో అనుసంధానం చేయడం పూర్తిగా అభ్యంతరకరం. గౌరవ న్యాయస్థానం ఈ తీర్పును వెంటనే రివ్యూ చేయాలని కోరుతున్నాము. అలాగే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, మతానికి, రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా పేర్కొనాలని ఆయన ఈ పత్రిక ప్రయాణం ద్వారా డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఎందుకు వచ్చాయో ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. శతాబ్దాలుగా దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనం, సామాజిక వివక్ష, ఆర్థిక-విద్యా వెనుకబాటుతనం నుండి బయటపడేందుకు రాజ్యాంగం ప్రత్యేక హక్కుగా రిజర్వేషన్లను కల్పించింది. ఇవి మతానికి సంబంధించినవి కాదు; ఇవి సామాజిక న్యాయం సాధించడానికి తీసుకున్న చారిత్రక చర్యలు. మన దేశంలో అందరికీ మత స్వేచ్ఛ ఉంది. ఎవరైనా ఏ మతాన్ని అనుసరించవచ్చు. కానీ అదే స్వేచ్ఛ దళితులకు వర్తించదా? మతం మారితే రిజర్వేషన్లు కోల్పోవాల్సి వస్తుందా? ఇది స్పష్టమైన అన్యాయం. ఒకవైపు మత స్వేచ్ఛను కల్పిస్తూ, మరోవైపు హక్కులను కత్తిరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. దళితులు ఇతర మతాలలోకి మారితే ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవు అనే తీర్పు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. ఈ తీర్పును అమలు చేయవద్దని సుప్రీంకోర్టును కోరుతున్నాము. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాజ్యాంగ సవరణ ద్వారా ఈ అన్యాయాన్ని సరిదిద్దాలి. సమాజంలో ఇంకా దళితులపై వివక్ష కొనసాగుతోంది. వారు మతం మార్చుకున్నా ఆ వివక్ష తగ్గదు. కాబట్టి మతాన్ని ఆధారంగా చేసుకుని హక్కులను నిరాకరించడం పూర్తిగా తప్పు. ఈ తీర్పు హిందుత్వ శక్తులకు ఆయుధంగా మారి, దళితులపై దాడులు మరింత పెరగడానికి దారి తీసే ప్రమాదం ఉంది. అంటరానితనాన్ని నిర్మూలించడానికి వచ్చిన రిజర్వేషన్లను బలహీనపరచే ఏ చర్యనైనా అంగీకరించలేం. సామాజిక న్యాయం స్థానంలోకి మనుధర్మాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలు ఈ అంశంపై తీర్మానాలు ఆమోదించి, కేంద్రానికి రాజ్యాంగ సవరణ కోసం పంపాలి సుప్రీంకోర్టు తీర్పు బాధాకరం. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ దళితులను గుడిలోకి అనుమతించని పరిస్థితులు ఉన్నాయి. ఈ కారణంగానే వారు చర్చిలకు వెళ్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివక్ష కొనసాగుతోంది. దళితులు మతం మార్చుకున్నా వివక్ష పోదు. కాబట్టి సామాజిక న్యాయం సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి. సుప్రీంకోర్టు తీర్పును వెంటనే రివ్యూ చేయాలి మతానికి రిజర్వేషన్లకు సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలి దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి ˇఅసెంబ్లీ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.



# ఎన్ ఆర్ జి ఎస్ సిసి రోడ్లు మంజూరు









**30, లక్షల వ్యయంతో,సిసి రోడ్లు మంజూరు**

అమడగూరు మార్చి 28 ( యువతరం న్యూస్ ) : అమడగూరు మండలంలోని పంచాయతీ లో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం దగ్గర నుండి బస్టాండ్ ముఖద్వారం వరకు దాదాపు 30 లక్షలు బియ్యం తో సిసి రోడ్డు వేస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు,మన ప్రియతమ శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి మరియు పల్లె రఘునాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు శ్రీ చౌడేశ్వరి దేవస్థానం నుండి బస్టాండ్ వరకు ఎన్.ఆర్.జి.ఎస్ పథకం ద్వారా దాదాపు 30,లక్షల వ్యయంతో,సిసి రోడ్లో మంజూరు అయినట్లు రైతు సంఘం అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రభాకర్ రెడ్డి తెలిపారు మాట్లాడుతూ మన ప్రియతమ మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి మన ప్రియతమ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహాయ సహకారాలతో అమడగూరు మండలాంలో చౌడేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి ఊరేగింపు సమయంలో మట్టి రోడ్డు ఉండడంతో వెంటనే స్పందించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మరియు పల్లె సింధూర రెడ్డి, మట్టి రోడ్డు కనిపించకుండా ఉంచాలన్న ఉద్దేశంతో అమ్మవారి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సిసి రోడ్లు నిర్మించి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఎనర్జిఎస్ పథకంలో భాగంగా సిసి రోడ్లు మంజూరు చేసినట్లు నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ ప్రజలు మండల నాయకులకు మరియు అధికార పార్టీ నాయకులకు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఈ నెల 30 నుంచి బీజేపీ శిక్షణ తరగతులు

**బిజెపి పార్టీ లింగాల మండల అధ్యక్షులు గువ్వని నవీన్**

నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : ఈ నెల 30వ తేదీ నుంచి బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ మహా అభియాన్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు గువ్వాని నవీన్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని మగ్దుమ్‌పూర్ చౌరస్తాలో ఉన్న శ్రీనివాస పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని చెప్పారు. శనివారం మండల కేంద్రంలో శిక్షణ తరగతుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, 30వ తేదీ సాయంత్రం 3 గంటల నుంచి 31వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. శిక్షణ శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ధ్రువపత్రాలు అందజేయబడతాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా నాయకులు, మండలంలోని క్రియాశీల కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, మండల బాధ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మండల బీజేపీ నాయకులు విష్ణుచారి, సాయి సాగర్, హేమంత్, మహేష్, తిరుపతయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



కొత్తపల్లి మార్చి 28 యువతరం న్యూస్ :కొత్తపల్లి మండలాన్ని వ్యర్తరహిత మండలంలో నిర్మిద్దామని స్పెషల్ ఆఫీసర్ చింతామణి, ఎంపీడీవో మేరి అన్నారు. వారు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని దుద్యాల, కొక్కెరంచ గ్రామంలో మండల అధ్యక్షురాలు కుసుమలత ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం వల్ల చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు అన్ని అంశాలపై అన్ని విధాలుగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ప్లాస్టిక్ నిషేధం పర్యావరణహితమైన వస్తువులనే వాడటం, ఇంటిలోనే ఎరువులను తయారు చేసుకోవడం తడి చెత్త పొడి చెత్త ఎలా వేరు చేయాలి అంటే అంశాలపై నినాదాలతో ఆ ప్రాంతంలో గల సంస్థలకు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎర్రమటం గ్రామంలో ఎంఈఓ నాగరాజు, శివపురం గ్రామంలో ఏపీఎం పుల్లయ్య లు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విమలమ్మ ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సీతారాముల రథోత్సవం కార్యక్రమం







కొత్తపల్లి మార్చి 28 యువతరం న్యూస్ :కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల వార్ల రథోత్సవ కార్యక్రమం శనివారం పురోహితులు హరికృష్ణల, బానాల రామమోహన ఆచార్యులు వేధమంత్రోశ్చరణల నడుమ గ్రామ పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా భక్తులు. గ్రామస్థులతో కలసి ఆలయపురోహితులు సీతారాముల ఉత్సవమూర్తుల విగ్రహాలను గ్రామంత పల్లకిలో వేయించింప చేసి ఊరేగింపు చేశారు. భక్తులు రథాన్ని పూలమాలలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల దేవాత మూర్తుల ఉత్సవ విగ్రహాలను రథంలో వేయించింపచేసి, ఆలయపురోహితులు ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. మేళతాళాలు, భాజాబజంత్రిలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామంలోని పురవీధుల వెంట ఊరేగింపుగా రథోత్సవకార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. తేరును భక్తులు లాగుచుండగా గ్రామస్థులు, మహిళలు, యువతులు ఉత్సవమూర్తులకు కాయా కర్పూరం సమర్పించి సీతారాములను భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. జరుగుతున్న ఈ రథోత్సవ సన్నివేశాన్ని తిలకించేందుకు వివిధప్రాంతాలనుండి భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో వచ్చి భక్తి పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సాంఘిక సంఘటనలు జరగకుండా కొత్తపల్లి ఎస్పై జయ శేఖర్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# డాక్టర్ నూకల శంకర్ఐ

# బాబు సేవలు ప్రశంసనీయం

**మాజీ జెడ్పిటిసి మాకం తిరుపతయ్య**



నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చ్ 28 యువతరం న్యూస్ : లింగాల మండలం దారారం గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సేద్యపు ఎద్దుల విభాగం జిల్లా స్థాయి బండలాగుడు పోటీలకు ముఖ్య దాతగా వ్యవహరించిన ధారారం గ్రామవాసి, నూకల రాజమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నూకల శంకర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా రూ.25,000 నగదు అందజేసి రైతులకు ప్రోత్సాహం అందించిన ఆయన సేవలను సభలో పలువురు నాయకులు ప్రశంసలతో ముంచెత్తారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ, రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో శంకర్ బాబు చూపుతున్న ఆసక్తి అభినందనీయం అని కొనియాడారు. మాజీ జెడ్పిటిసి మాకం తిరుపతయ్య, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య, ధారారం గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు కలిసి శంకర్ బాబును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, రైతుల శ్రేయస్సు, సామాజిక సేవలో శంకర్ బాబు ఎప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున సహాయం అందిస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న శంకర్ బాబు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. గ్రామీణ సంప్రదాయాలను కాపాడడంలో ఆయన చేస్తున్న కృషి విశేషమని అభిప్రాయపడ్డారు. డాక్టర్ నూకల శంకర్ బాబు మాట్లాడుతూ, రైతులు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందని, పశు సంపదను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలకు తన వంతు సహాయం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకర్ బాబును అభినందించారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్.

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.







కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్: ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు శనివారం ఎన్ ఎచ్ -44 పై కర్నూలు సంతోష్‌నగర్ నుండి గుత్తి పెట్రోల్ బంక్ వరకు వాహనాల తనిఖీలు చేపట్టారు. అధిక వేగంతో వెళ్తున్న వాహనదారులను నిలిపి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిదానంగా వెళ్ళాలని , అధిక వేగం ప్రమాదాలకు కారణమవుతుందని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ఆవరణలో " స్వర్ణాఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమం




కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ ఆవరణలో ఐ /సి . డి ఎం ఎచ్ ఒ . డా.ఉమా, పరిపాలన అధికారిణి అరుణ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది మా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తామని, మా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఈరోజు పరిశుభ్రత గురించి మేము వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈరోజు నుండి ప్లాస్టిక్ తో తయారు చేసిన కప్పులు, ప్లేట్స్, బాటల్స్ స్ట్రాలు, ప్లాస్టిక్ కవర్లు వంటి ప్లాస్టిక్ వస్తువులు వాడుట వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం వుంది. ప్లాస్టిక్ కి బదులు రాగి,స్టీల్ గ్లాస్ లు, స్టీల్ ప్లేట్లు జ్యూట్ బ్యాగ్స్ వాడాలని అవగాహన కల్పించి, ఆ దిశగా ప్రయత్నిస్తామని మన ఆంధ్ర ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దేటట్లు మా వంతు కృషి చేస్తామని ప్రమాణం చేస్తున్నాము. స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవైద్యులు మరియు వైద్య సిబ్బంది పై విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో డిస్టిక్ కో-ఆర్డినేటర్‌డబ్లైండ్ నెస్ కంట్రోల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. హిమబిందు, డా.విశ్వేశ్వర్ రెడ్డి సర్వేలెన్స్ ఆఫీసర్ , డి ఎం ఒ నూక రాజు,డెమో ప్రకాష్ రాజు, డిప్యూటీ డెమో షఫీ వున్నిసా,డీపీహెనో అన్నపూర్ణ ,ఇపుడేమిలోజిస్ట్ వేణుగోపాల్ యాదవ్ , ఉప ఆరోగ్యవిద్య అధికారి పద్మావతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుళాయి నీటిలో మురుగునీటి

## కలుషితాన్ని అరికట్టండి -కొత్తపేట వీధి ప్రజల ఆవేదన





కోడుమూరు మార్చి 28 యువతరం న్యూస్ : కోడుమూరు పట్టణంలో కొత్తపేట వీధి మరియు చిన్న బోయ వీధులలో వచ్చే కొళాయి నీటిలో మురుగునీరు కలుషితమై నీళు వస్తున్నాయి అంటూ స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా శనివారం నాడు ఆయా కాలనీల ప్రజలు కలుషితమైన నీటి బకెట్లతో కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఈ ఓ ఆర్ డి మంజుల గారికి తమ ఆవేదన వ్యక్తం చేస్తూ , వినతిపత్రం అందించారు. గత కొన్ని రోజుల నుంచి త్రాగునీటి కొళాయిల ద్వారా వచ్చే నీటిలో మురుగునీరు కలుషితమై వస్తున్నాయని , తద్వారా అనారోగ్యం బారిన పడుతున్నామని యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈ ఓ ఆర్ డి మంజుల మాట్లాడుతూ కచ్చితంగా మీ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిడ్డయ్య , భాస్కరు , వీరన్న , వార్డ్ మెంబర్ ఏ. రవి, వెంకటేశు , మునీశ్వరి, సుగుణ భారతి , మిరపకాయల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటూ వ్యాది నివారణ టీకాలు వేసే ముందు పశువులకు రక్త నమూనాల సేకరణ చేయాలి





(డోన్ ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ ) : డోన్ మండలంలోని జగదుర్తి గ్రామంలో ఆరు మాసాల నుండి 12 మాసాల వయస్సులోపల మరియు 12 నుంచి 24 మాసాలలోపు మరియు రెండు సంవత్సరాల పైబడిన తెల్లజాతి మరియు నల్లజాతీ పశువులకు రక్త నమూనాలు సేకరించడం జరిగినది. లాబ్ టెక్నీషియన్ సుజాత,నవ్య,ఏ ఎస్ ఏ పశువులకు సేకరించడం జరిగినది. డాక్టర్ జి మాధవి సహాయ సంచాలకులు మాట్లాడుతూ..... పశువులకు గాలికొంటూ వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం ముందు సిరమ్ నమూనాలను ప్రాథమిక యాంటీ బాడీ టైటార్లను నిర్ధారించబడడానికి మరియు పశువులకు క్షేత్రస్థాయిలో వ్యాధి సోక లేదని నిర్ధారించ కోవడానికి సరిగ్గా ముందు (0రోజు) సేకరిస్తాము,సహజ సంక్రమణ ద్వారా ఉత్పత్తి అయిన ఆంటీ బ్యాడీలను మరియు టీకా ద్వారా ప్రేరేపించబడిన వాటికి మధ్య తేడాను గుర్తించడం దీని ప్రాథమిక లక్ష్యము. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 13 గ్రామాలలో పశువులకు రక్త నమూనాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు ఈ యొక్క రక్త నామునలను విజయవాడలోని ల్యాబ్ పంపుతామని తెలిపారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ...సిరమ్ నిఘ కోసం ఒక ప్రాథమిక స్థాయిని ఏర్పాటు చేయడం మరియు ఇప్పటికే ఉన్న సామూహిక రోగ నిరోధక శక్తిని అంచనా వేయడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**టీకా పనితీరును ముల్యంకనం చేయడం.**

టీక వేయడానికి ముందు జీరో రోజుల యాంటీ బాడీ స్థాయిలను టీకా వేసిన తర్వాత 21 నుంచి 30 రోజుల నమూనాలతో పోల్చడం ద్వారా అధికారులు టీకా సామర్థ్యాన్ని మరియు రక్షణ పొందిన జంతువుల శాతాన్ని లెక్కించగలరు.


**వ్యాధి వ్యాప్తి శాస్త్ర పరిశోధన**

మందలో వ్యాధి స్థితిపై నిష్పాక్షపాత అంచనాలను అందించడం.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పశు వ్యాధి నిర్ధారణ కేంద్ర సంచాలకులు డాక్టర్ జి మాధవి,డాక్టర్ భవాని,ఎడి శంకర్ రెడ్డి, డాక్టర్ భాను, పాల్గొన్నారు.

## గోసాని పల్లె వెంకటనాయిని పల్లె గ్రామంలో రంగ రంగ వైభవంగా శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాలు









(డోన్ ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్) : నంద్యాల జిల్లా డోన్ మండలం గోసానిపల్లె గ్రామంలో శనివారం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి రూ:50,000రెండవ బహుమతి రూ:40,000 మూడవ బహుమతి రూ:30,000 నాలుగవ బహుమతి రూ:20,000 ఐదవ బహుమతి రూ:10,000 ఆరవ బహుమతి రూ:5,000 ఏడవ బహుమతి రూ:3,000 ఈ కార్యక్రమాన్ని ఉద్యోగులు వ్యాపారస్తులు గ్రామ రైతులు లారీ వర్కర్స్ జరిపించారు. అదేవిధంగా వెంకటనాయిని పల్లె గ్రామంలో శనివారం శ్రీరామనవమి మహోత్సవాలలో భాగంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పెద్దలు గ్రామ ప్రజల మధ్యన కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి డోన్ సీఐ ఇంతియాజ్ భాష,ఎస్సై శరత్ కుమార్ రెడ్డి,డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది శీలం భాస్కర్ నాయుడు,గ్రామ సర్పంచ్ శీలం చంద్రశేఖర్ నాయుడు,తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సలింద్ర శ్రీనివాసులు యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే స్వామివారికి నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు పెద్దలు గ్రామ ప్రజలు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో కబడ్డీ పోటీలు,కోలాటం,ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా మా వెంకట్నాయిని పల్లె గ్రామంలో రెండు రోజులపాటు రాముల వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజల సహకారంతో రెండు రోజులుగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని మా గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డోన్ డిఎస్పి శ్రీనివాస్,సిఐ ఇంతియాజ్ భాష లు గట్టి భద్రతను ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా వారికి గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోసానిపల్లె గ్రామస్తులు రైతులు రైతులు శ్రీరామ దేవాలయ కమిటీ వెంకట్ నాయన పల్లె గ్రామ పెద్దలు ఐ స్వామి,బలిజ కృష్ణ,మాదం తిరుపం,ఆంధ్రప్రభ శ్రీను ఇతర గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తుమ్మలూరు లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఆర్ ఎస్ వేల్పుల ఆనంద్ కుమార్







పాములపాడు మార్చి 28 యువతరం న్యూస్ :- భారతదేశ న్యాయవాది ఆర్థికవేత్త సంఘసంస్కర్త ప్రపంచంలోనే సమున్నత జ్ఞాన శిఖరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మండలంలోని తుమ్మలూరు గ్రామంలో శనివారం నిర్వహించడం జరిగింది ముందుగా ఎన్ హెచ్ 340 సి ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ పున. ప్రతిష్టవిగ్రహాన్ని ఐ ఆర్ఎస్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ చంద్రమౌళి వాడాల త్యాగరాజు జడ్పిటిసి రామలింగేశ్వర్ రెడ్డి ఎస్సై తిరుపాలు ఆవిష్కరించారు అనంతరం ఏర్పాటుచేసిన సభకు కూన నాగన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ముందుగా దళిత ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేశారు తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు అనంతరం సభను ఉద్దేశించి ఐఆర్ఎస్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వెలివాడల జీవితాల్లో వెలుగులు విరజింపజేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ప్రపంచంలోని సగం దేశాలు ఆయన రచనలను ఆదర్శంగా తీసుకొని పరిపాలన చేస్తున్నాయన్నారు స్వేచ్ఛ ఒక్కటే సరిపోదని సమానత్వం కూడా క్రోడీకరించుకొని ఉంటేనే స్వేచ్ఛకు అర్థం ఉంటుందని చెప్పారన్నారు కులాల మతాల ప్రాంతాలకు సంబంధం లేకుండా ఉంటే ప్రజాస్వామ్యం ఎల్లవేళలా కొనసాగుతుందని ఆయన గుర్తు చేశారు వివేకానంద స్కూల్ కరెస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత తొలి న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ పని చేశారన్నారు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించారన్నారు మహిళలు పురుషులతో సమానంగా ఎదగడానికి మహిళా సాధికారత కోసం అన్ని వర్గాలలో ఉన్న మహిళా రిజర్వేషన్లు ఏర్పాటు చేశారన్నారు సమాజంలో అనాదికాలంగా పాదుకుపోయిన అంటరానితనాన్ని రూపుమాపారన్నారు

**వాడాల త్యాగరాజు మాట్లాడుతూ**

ప్రపంచంలో కెల్లా మేధావులలో అంబేద్కర్ ఒకరిని సమున్నత జ్ఞాన శిఖరం అంబేద్కర్ అని ఆయన ఆశయాల కోసం సిద్ధాంతాల కోసం ప్రతి ఒక్కరు పాటుపడి కృషి చేయాలన్నారు దళితులకు సమాన హక్కులు కుల నిర్మూలన సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారాన్నారు అనంతరం అంబేద్కర్ కు సంబంధించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ తుమ్మలూరు సర్పంచ్ వేపెంట మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ వరప్రసాద్ రైతు సంఘం నాయకులు డి స్వామన్న కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల రాజు ఆర్టీసీ మెకానిక్ వెంకటేశ్వర్లు మాల మహానాడు నాయకులు కలబండి అంకన్న డాక్టర్ వెంకటేష్ బీసీ సంఘం నేత బత్తుల సంజీవ రాయుడు గట్టు శంకర్ గౌడ్ సీనియర్ జర్నలిస్టు గుంపుల వెంకటేశ్వర్లు సగినేల అచ్చన్న సిపిఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టిన ఎద్దుల పోటీలు



దారారంలో ఘనంగా జరిగిన జిల్లా స్థాయి పోటీలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 28 యువతరం న్యూస్ : శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆంజనేయస్వామి దేవాలయం వద్ద రైతు సంబరాల్లో భాగంగా శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, కేటి తిరుపతయ్య ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త, ఎల్ఐసి ఏజెంట్ డాక్టర్ నూకల శంకర్ బాబు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి 12 జతల వృషభ రాజులు పాల్గొన్నాయి. ఎద్దుల బల ప్రదర్శనలు, విన్యాసాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. పోటీలను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. బహుమతి ప్రధానోత్సవంలో మాజీ జడ్పిటిసి మాకం తిరుపతయ్య మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి పశుసంపద ఎంతో ముఖ్యమని, ఇలాంటి పోటీలు రైతులకు ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు. గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే ఈ పోటీలను భవిష్యత్తులో కూడా నిర్వహించాలని కోరారు. పోటీల ఫలితాలు ఇలా ఉన్నాయి. మొదటి స్థానం లింగాలకు చెందిన పూజారి బాలస్వామి, బైకాని శ్రీనివాసులు, గడ్డం శివ ఎద్దుల జత -- 4800 ఫీట్లు (రూ.25,000) రెండవ స్థానం శ్రీపురం గ్రామానికి చెందిన పెద్ద కురుమయ్య -- 4443 ఫీట్లు (రూ.20,000) మూడవ స్థానం: పోలిశెట్టి పల్లి సైదు బాబు, ఉడిమిళ్ళ వెంకట నర్సు -- 4342 ఫీట్లు 5 ఇంచులు (రూ.15,000) 4, 5 స్థానాలు: చంద్రకల్ పుట్ట స్వామి, బిజినపల్లి శ్రీకాంత్, తాడూరు యశ్వంత్ -- 4200 ఫీట్లు (రూ.7,500 చొప్పున) 6వ స్థానం: లింగాల బైకాని మహేష్, దాసుపల్లి రాజు -- 4062 ఫీట్లు 5 ఇంచులు (రూ.3,000) బహుమతి దాతలు : మొదటి బహుమతి దాత డాక్టర్ నూకల శంకర్ బాబు నూకల రాజమణేమ్మ ఫౌండేషన్ చైర్మన్ రూ 25.000, రెండవ బహుమతి దాత నరేష్ యాదవ్ క్యాంప్ రాయవరం సర్పంచ్ రూ 20000, మూడవ బహుమతి దాత లావుడ్య శ్రీనివాసులు దారారం సర్పంచ్ 15000, నాలుగవ బహుమతి దాత కాట్రావత్ రవీందర్ జీలుగుపల్లి సర్పంచులు రూ 10 వేలు ఐదవ బహుమతి దాత గాలేటి నారాయణస్వామి రూ 5 వేలు, ఆరవ బహుమతి దాత సూక్య నాయక్ రూ 3 వేలు, జంబుల హనుమంత్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ రూ 10వేలు, నాగరాజు శ్రీశైలం రూ 5 వేలు వసంత్ కుమార్ రూ 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి మాకం తిరుపతయ్య, హనుమంత్ రెడ్డి, కేటి తిరుపతయ్య, రవీందర్ నాయక్, నరేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా జరిగిన రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి








కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ :కల్లూరు మండలం కొంగనపాడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా జరిగిన రథోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి దర్శించుకున్నారు. అనంతరం రథోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి ఊరేగింపును విజయవంతం చేశారు. ధార్మిక కార్యక్రమాల పట్ల కాటసాని రామభూపాల్ రెడ్డి విశ్వాసం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం మరోసారి స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం పట్టణంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి వాసవి జాగృతి క్లబ్

నాలుగు చోట్ల చలివేంద్రములు



అమలాపురం ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్: వాసవి ఇంటర్నేషనల్ అమలాపురం వాసవి జాగృతి క్లబ్ ద్వారా పట్నంలో శనివారం నాలుగు చోట్ల చలివేంద్రములు ఏర్పాటు చేయడం జరిగింది వేసవి వేడి మధ్య ప్రజల దాహార్తిని తీర్చే వాసవి క్లబ్ సేవలు మానవత్వానికి నిదర్శనం. వేసవిలో నీటి సేవలు అందిస్తూ మనసుకు చల్లదనాన్ని అందిస్తూ ఆత్మీయంగా పలకరిస్తూ ప్రతినిధులు నీటి ద్వారా ఎండలో తిరిగే బాటసారి లకు దాహము తీర్చుటకు సహాయపడుతున్న వాసవి జాగృతి క్లబ్ ప్రతినిధులను ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ఇలాంటి మహోన్నత సేవ చేస్తున్న క్లబ్బును పలువురు ప్రశంసిస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా" స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం







కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నేడు స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జి జి ఎచ్ ) లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల కార్యక్రమం ప్రధాన థీమ్ అయిన లి"జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్" (జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ ) లి పై ప్రత్యేక దృష్టి సారించి, భారీ అవగాహన ర్యాలీ మరియు ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని క్యాజువల్టీ విభాగం నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ గైనెక్ వార్డు వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు బ్యానర్లు ప్రదర్శిస్తూ, "మన చెత్త - మన బాధ్యత" అనే నినాదాలతో రోగులు మరియు వారి సహాయకుల్లో చైతన్యం నింపారు. ర్యాలీ అనంతరం, గైనెక్ వార్డు ప్రాంగణంలో అధికారులు మరియు నర్సింగ్ విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి పరిసరాలను పచ్చదనంతో నింపి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో ఈ ప్లాంటేషన్ చేపట్టారు. ఎమర్జెన్సీ వార్డు ముందు, తడి చెత్త, పొడి చెత్త మరియు ప్రమాదకరమైన బయో-మెడికల్ వ్యర్థాలను వేర్వేరు రంగుల డబ్బాల్లో వేయడం యొక్క ఆవశ్యకతను నర్సింగ్ విద్యార్థులతో పాటు శానిటేషన్ సిబ్బంది మరియు ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా లక్ష్మీ భాయి, సిఎస్ఆర్ఎంఒ డా పద్మజ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డా పద్మజ గారు, అడ్మినిస్ట్రేషన్ అధికారులు సింధు సుబ్రహ్మణ్యం, డా వెంకట రమణ, డా శివ బాల, డా కిరణ్ కుమార్, డా సునీల్ ప్రశాంత్ లతో పాటు నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయి, అలాగే నర్సింగ్ విద్యార్థినిలు మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలి



ఈగల్ చీఫ్ ఐజీ ఆకే రవికృష్ణ ఐపీఎస్.

కర్నూలులో ఈగల్ టీం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.





కర్నూలు ప్రతినిధి మార్చి 28 యువతరం న్యూస్ : కర్నూలు కలెక్టరేట్ దగ్గర ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు బ్లడ్ బ్యాంక్ లో శనివారం ఈగల్ టీం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈగల్ చీఫ్ ఐజీ ఆకే రవికృష్ణ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కెవి సుబ్బారెడ్డి కళాశాల కు చెందిన 28 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అలాగే తలసేమియా రక్త మార్పిడి కేంద్రాన్ని ఐజీ పరిశీలించారు. ఈ సందర్భంగా 6 మంది తలసేమియా బాధితులైన పిల్లలకు రక్త మార్పిడి నిర్వహించారు. వేసవికాలంలో రక్తం కొరత ఉంటుందని, యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఈగల్ ఐజి పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ డిస్టిక్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ కేజీ.గోవింద రెడ్డి, వైస్ చైర్మన్ కె.అరుణ , ట్రెజరర్ ఐ.నరసింహ , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు, కమిటీ మెంబర్లు జి.శ్రీనివాస్ యాదవ్, ఎం జె బాబు రాజుగారు, కెవి.సుబ్బారెడ్డి , మెడికల్ ఆఫీసర్లు బి.కుమారస్వామి రెడ్డి, జి.రామచంద్ర రావు, కె.వి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువులపై కేంద్రం విధానం మారాలి

దేశవ్యాప్తంగా అన్ని రకాల ఎరువులను కలిపి సుమారు 6 కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగిస్తున్నారు. ఇందులో తెలంగాణ వినియోగం సుమారు 44 లక్షల మెట్రిక్ టన్నులు, అంటే జాతీయ స్థాయిలో 7 శాతానికి సమానం. అలాగే మొత్తం దేశంలో రెండు సీజన్లు కలిపి ఒక సంవత్సరంలో సాగవుతున్న విస్తీర్ణం 54 కోట్ల 84 లక్షల ఎకరాలు, అందులో తెలంగాణ వాటా 4 శాతం మాత్రమే. అంటే, 4 శాతం సాగు విస్తీర్ణంతో ఉన్న తెలంగాణ, దేశ ఎరువుల వినియోగంలో 7 శాతం వాటా కలిగి ఉండటం వల్ల, రాష్ట్రంలోని సగటు ఎరువుల వినియోగం దేశ సగటుతో పోలిస్తే దాదాపు 80 శాతం అధికంగా ఉందని అర్థమవుతున్నది. అంతేకాక, వినియోగంలో వివిధ రకాల ఎరువుల మధ్య సమతుల్యత లోపించడమే కాకుండా, వాటి మధ్య వ్యత్యాసం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా వినియోగిస్తున్న ఎరువుల్లో 60 శాతం వరకు యూరియానే ఉంది. తెలంగాణ యూరియా వాటా సుమారు 43 శాతం. అయితే తెలంగాణలో గత 7, 8 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది యూరియా వినియోగం సుమారు ఒక లక్ష మెట్రిక్ టన్నులు పెరుగుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణాలు భూగర్భజలాల పరిమాణం పెరగడం, సాధారణ వర్షపాతం నమోదవడం వల్ల రెండవ పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడమే. ఇటీవల యూరియా కొరతపై రైతుల్లో ఆందోళనకు అసలు కారణం యూరియా వినియోగం అనూహ్యంగా పెరగడం కాదు. సాధారణంగా, ప్రతి పంట సీజన్ ప్రారంభ దశలో యూరియా చాలా తక్కువ మోతాదులో వేయాలి. అయినా, చాలా సందర్భాల్లో రైతులు ముందస్తుగా ఎక్కువ మొత్తంలో యూరియాను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. అంతేకాకుండా, యూరియాకు ఉన్న నికర ధర ఇతర ఎరువులతో పోలిస్తే చాలా తక్కువగా ఉండటంతో, అవసరం ఉన్నా లేకపోయినా ఎక్కువగా వాడుతున్నారు. వాస్తవానికి, పంట సీజన్ తొలి మాసంలో ఎక్కువగా వాడాల్సిన ఎరువులు డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ వంటి పోషక ఎరువులే. కానీ, ఈ ఎరువుల ధరలు యూరియాతో పోలిస్తే దాదాపు 6 నుంచి 7 రెట్లు ఎక్కువగా ఉండటంతో, రైతులు యూరియాపై ఆసక్తి చూపుతున్నారు. ఈ ధరల వ్యత్యాసం వల్ల అవసరానికి మించి యూరియా వినియోగం పెరుగుతున్నది. ప్రస్తుతం 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266 కాగా, ఇదే పరిమాణంలో డీఏపీ లేదా కాంప్లెక్స్ ఎరువులకు రూ.1500 నుంచి రూ.1800 వరకు ధర ఉంది. ఈ ధరల వ్యత్యాసానికి మూల కారణం కేంద్ర ప్రభుత్వపు లోపభూయిష్ఠ ఎరువుల ధరల విధానమే. దీనివల్ల యూరియా వినియోగం రోజురోజుకీ పెరుగుతున్నది. అదే సమయంలో, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఆ స్థాయిలో పెరగకపోవడంతో, ఎరువుల వినియోగంలో అసమతుల్యత పెరుగుతోంది. ప్రస్తుత ఎరువుల సబ్సిడీ విధానం ప్రకారం, యూరియాపై దాదాపు 90శాతం సబ్సిడీ ఇస్తున్నారు. అదే సమయంలో డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులపై 60శాతం నుంచి 65శాతం సబ్సిడీ మాత్రమే ఉంది. ఉదాహరణకు, 45 కిలోల యూరియా బస్తాకు వాస్తవ వ్యయం రూ.2800 ఉన్నా, రైతు ప్రస్తుతం చెల్లిస్తున్న ధర కేవలం రూ.266 మాత్రమేబీ మిగతా మొత్తం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీయే. ఇదే యూరియాపై 1970లో కేవలం 10శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఉదాహరణకు, ప్రస్తుతం ఒక కిలో నత్రజనిపై కేంద్ర ప్రభుత్వం రూ.43 సబ్సిడీ ఇస్తోంది. అదే సమయంలో, ఒక కిలో పొటాష్‌పై కేవలం రూ.2.40, ఒక కిలో సల్ఫర్‌పై రూ.2.60 మేరకే సబ్సిడీ ఉంది. ఈ విధమైన ధరల అసమతుల్యత, సబ్సిడీలో వ్యత్యాసం వల్ల, యూరియాపై రైతులు ఆధారపడుతున్నారు. ఇటీవల



కేంద్ర ప్రభుత్వం సహజ వ్యవసాయం, జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేసింది. అయితే, ఈ ప్రయత్నంలో జీవన ఎరువుల వినియోగంపై సబ్సిడీ లేనందున, రైతులు ఆశించిన స్థాయిలో ఈ ఎరువుల వాడకం వైపు మళ్లడం లేదు. ఉదాహరణకు, ఒక 45 కిలోల యూరియా బస్తాలో ఉన్న నత్రజనిని జీవన ఎరువుల ద్వారా అందించాలంటే సుమారు 20 క్వింటాళ్లు వేయాలి. దీనివల్ల ఎక్కువ మంది రైతులు జీవన ఎరువుల వాడకం వైపు మొగ్గు చూపడంలేదు. ఇదే సమయంలో, సహజ వ్యవసాయంలో జీవన ఎరువుల వినియోగం తప్పనిసరి కావడం వల్ల, కేంద్ర ప్రభుత్వం సమర్థమైన ధరల విధానాన్ని రూపొందించకపోతే సహజ వ్యవసాయ లక్ష్యాలు సాధ్యం కావు. ఇటీవలి కాలంలో కొన్ని ఎరువు సంస్థలు నానో ఫర్టిలైజర్లను వినియోగంలోకి తెచ్చాయి. ఉదాహరణకు, అర లీటర్ నానో యూరియా ధర సుమారు రూ.225. ఇది 45 కిలోల యూరియా బస్తా ద్వారా వచ్చే నత్రజనిని పంటలకు సమానంగా అందించగలదని సంస్థలు చెబుతున్నాయి.

# నగర ప్రవేశం



ంండీ.. ఇంట్లో సందడి మొదలైంది. సందడి కన్నా.. దిగులు ఎక్కువ. ఓ రెండ్రోజులు సంతోషంగా ఉన్నా.. అమ్మా నాన్నల్ని, నానమ్మని, ఇల్లునూ, పరిసరాలనూ వదిలి వెళ్లాలనేటప్పటికి ఎక్కడలేని బెంగ పట్టుకుంది. నానమ్మ నాతో.. "ఇక్కడ దగ్గరగ హన్మకొండల్నన్న, జనగామలనన్న చదువుకోరాదా? నువ్వు పోతె ఇల్లంత చీకటి అయితది. మేము గుడ్డి దీపాలోలే ఎట్లుండాల్నే?" అన్నది. ఆ మాటల్లోని కవిత్వం నాకప్పుడు అర్థం కాలేదు కానీ, వేదన మాత్రం నా మనసును తాకింది. జనగామ అయితే ఆడపిల్లలకోసం ప్రత్యేకంగా కాలేజీ లేదు. మావాళ్లు అలా చేర్పించే ప్రసక్తే లేదు. ఇక హనుమకొండలో ఉన్న ఒకేఒక దగ్గరి బంధువు.. మా చిన్నాయన కూతురు లచ్చక్కే! ఆమె దగ్గర అప్పటికే అక్క ఉంది. మా ఇద్దరినీ విడిగా పెట్టేంత డబ్బూ, ధైర్యమూ, హంగూ.. మా అమ్మానాన్నలకు లేవు. అమ్మకు చదువంటే చాలా ఇష్టం. నన్ను వదిలి ఉండలేకపోయినా ఆ దిగులును పైకి కనిపించనీయలేదు. నేను వెళ్లనంటానేమో!.. అనుకుని ఆ ప్రసక్తే మా మధ్య రాకుండా చూసింది. పైగా మంచి కాలేజీ అని కూడా కావచ్చు. అప్పటికి వారం రోజులుగా సమయం దొరికినప్పుడల్లా అమ్మ నాకు సుద్దులు చెబుతూనే ఉంది. పెద్దవాళ్ల పట్ల మర్యాదగా ఉండాలనీ, వాళ్లు వస్తే లేచి నిలబడాలనీ, నమస్కారం చేయాలనీ, ఏ విషయంలోనూ ఎవరితోనూ వాదించవద్దనీ, వాళ్లు పెట్టేదాకా ఆకలి అవుతుందని అడగొద్దనీ, ఏది పెడితే అది తినాలనీ, ఎదుటి వాళ్ల వస్తువులు ముట్టుకోవద్దనీ, ఎంతో అవసరమైతే అడిగి వాళ్లిస్తేనే తీసుకోవాలనీ, గదుల్లోకి అడక్కుండా వెళ్లొద్దనీ, నేను వాళ్ల దగ్గర ఉండటం.. కేవలం వాళ్ల ఔదార్యమే తప్ప మన హక్కు కాదనీ, మరీ ముఖ్యంగా అడుగడుగునా చూడటానికి తను పక్కన ఉండదు గనుక.. నేను మర్యాదగా, విధేయతతో, సంస్కారంతో మెలగడం నా చేతుల్లోనే ఉంది గనుక.. ఎట్టి పరిస్థితుల్లోనూ తనకు మాట తెచ్చేలా ఉండొద్దనీ.. ఇలా చాలా చెప్పింది. ఇవన్నీ అక్కకు కూడా చెప్పిందా!? అని నాకు డౌట్ వచ్చింది. నాన్న రోజొకసారైనా.. "బుజ్జీస్! నువ్వు కూడ పోతవా?" అనేవాడు. నాకు ఎంతో బాధ కలిగేది. కానీ, దాన్ని వ్యక్తపరచడం రాదు. "ఏం కాదులే నాన్నా! బాధపడకు" అని ఓదార్చడమూ రాదు. నా బట్టలూ, కావలసిన వస్తువులూ, కొన్ని పుస్తకాలూ సర్దుకున్నాను. మా ఇంట్లో మంచి బ్యాగులు కానీ, సూట్‌కేసులు కానీ లేవు.

మూడు సందుకలు, కొన్ని చేతి సంచులు తప్ప! మా అమ్మ ఎప్పుడో కొన్న బిస్తర్ (హోల్డాల్)లో పక్కబట్టలు, తొడుక్కునే బట్టలు సర్దుకున్నాను. నన్ను మొదటిసారి దింపడానికి నాన్నే వచ్చాడు. అమ్మ చేసిన పిండివంటలు ఓ పెద్ద సంచీలో సర్ది ఇచ్చింది. ఇల్లు వదిలి వస్తుంటే అమ్మ కళ్లనిండా నీళ్లు పొంగివచ్చాయి. నాకూ ఏడుపు ఆగలేదు. మొదటిసారిగా ఈ ఊర్లో ఎందుకున్నామా!? అనిపించింది. రైల్లో కూడా మాటిమాటికీ కళ్లు ఒత్తుకుంటూనే ఉన్నాను. నాన్న మౌనంగా ఉన్నాడు. నారాయణగూడలోని దీపక్ మహల్ సినిమా టాకీసు ఎదురు సందులో.. ఇంకా చెప్పాలంటే కేశవ మెమోరియల్ స్కూల్ ఎదురుగా ఉండే సందులో నాయనమ్మ, చిన్నాయనలు ఉండే ఇంటికి వెళ్లాం. నాన్న ఎవరింటికైనా వెళ్లడం చాలా అరుదు. అందులోనూ అమ్మను మేనమామ వాళ్లే పెంచారు గనుక.. ఒకరకంగా ఆమెకు అది పుట్టిల్లు గనుక.. వాళ్లు నాన్నను అల్లుడిగానే చూసేవారు. ఆరోజు ఉండి, మర్నాడు ఉదయాన్నే నాన్న వెళ్లిపోయాడు. వెళ్లేముందు నా చేతికి నూటాయాభై రూపాయలిచ్చి.. "జాగ్రత్త! ఫుజూల్ ఖర్చులు పెట్టకు. ఫీజు కట్టి, పుస్తకాలు కొనుక్కో! మిగతావి దాచుకో!" అని చెప్పాడు. నాన్న వెళ్లేటప్పుడు మళ్లీ ఏడుపొచ్చింది, కానీ ఆపుకొన్నాను. రెడ్డి కాలేజీ అంత గొప్పదని నాకు అందులో చేరేదాకా తెలియదు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ ఆలీ ఖాన్ వద్ద.. నిజాం ప్రభుత్వంలో కొత్వాలుగా పనిచేసిన మొదటి హిందూ వ్యక్తిగా, జంట నగరాల కోసం ఎన్నో మంచిపనులు చేసిన వాడిగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఆనాటి వారికి చిరపరిచితులు. కొత్వాలు అంటే పోలీస్ కమిషనర్ అట. ఆయన దూర ప్రాంతాల నుండి వచ్చే గ్రామీణ మగపిల్లల కోసం హైదరాబాదులో రెడ్డి హాస్టల్ ప్రారంభించి.. ఎందరో చదువుకునేలా చేశాడట. ఆ తరువాతి రోజుల్లో ఆయన పేరుమీద రెడ్డి సొసైటీ వారు నారాయణగూడ, బర్కత్‌పురా మధ్యలో ఆడపిల్లల కోసం రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఉమెన్స్ కాలేజీనీ, దానికి అనుబంధంగా ఒక హాస్టల్‌నూ స్థాపించారు. అదే మా కాలేజీ. మా కాలేజీకి అప్పట్లో చాలా పేరుండేది. ఆ కాంపౌండ్ బయట మగపిల్లలు కాసేపు నిలబడ్డానికే భయపడేవారని అనేవారు. అందులో చదివే ఆడపిల్లలు ఫైర్ బ్రాండ్స్‌గా ఉంటారని అనుకునేవారు. అప్పట్లో ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా మా కాలేజీతోపాటు రాంకోఠీలో ఎగ్జిబిషన్ సొసైటీ వారు నడిపే వనితా మహా విద్యాలయ, సుల్తాన్ బజార్ ఎదురుగా కోఠీ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, సికింద్రాబాద్‌లో కస్తూరిబా కాలేజీ ఉండేవి. మాడపాటి హనుమంతరావు స్కూలు అమ్మాయిలు.. ఎక్కువగా మా కాలేజీలోనే చేరేవారు. అలా.. హైదరాబాద్‌లో నా ఇంటర్ చదువు మొదలైంది.

# 'మయసభ' వెబ్ సిరీస్ రివ్యూ




**నటీనటులు:** ఆది పినిశెట్టి- చైతన్య రావు- తన్య రవిచంద్రన్- సాయికుమార్- శ్రీకాంత్ అయ్యంగార్- రవీంద్ర విజయ్- దివ్య దత్తా- నాజర్- శత్రు- శకుల్ శర్మ తదితరులు

**సంగీతం:** శక్తికాంత్ కార్తీక్

**ఛాయాగ్రహణం:** సురేష్ రగుతు- జ్ఞానశేఖర్

**నిర్మాతలు:** జయకృష్ణ లింగమనేని- శ్రీ హర్ష

**రచన:** దేవా కట్టా

**దర్శకత్వం:** దేవా కట్టా- కిరణ్ జై కుమార్

ప్రస్థానం.. రిపబ్లిక్ లాంటి చిత్రాలతో పొలిటికల్ థ్రిల్లర్ల తీడయంలో తన నైపుణ్యాన్ని ఆయన చాటాడు. ఇప్పుడాయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను శాసించి నాయకుల కథను 'మయసభ' వెబ్ సిరీస్ ద్వారా తెరపైకి తెచ్చే ప్రయత్నం చేశారు. సోనీ లివ్ ద్వారా ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సిరీస్ విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

చిత్తూరు జిల్లాలోని నర్సిపల్లిలో ఓ దిగువ మధ్య తరగతిలో పుట్టిన కృష్ణమ నాయుడు (ఆది పినిశెట్టి)కు కాలేజీ రోజుల నుంచే రాజకీయాల్లో ఎదిగిపోవాలని కోరిక. ఇంట్లో పరిస్థితులు అనుకూలించకపోయినా పీజీ పూర్తి చేసిన అతను.. ఆ తర్వాత కూడా తండ్రి అభీష్టానికి వ్యతిరేకంగా పీహెచ్డీలో చేరి స్టూడెంట్స్ పాలిటిక్స్ లోకి అడుగు పెడతాడు. కానీ అక్కడ ఏదీ అతను అనుకున్నట్లుగా జరగదు. రాజకీయాల్లో అడుగడుగునా ఎదురు దెబ్బలు తగులుతాయి. తాను ప్రేమించిన అమ్మాయి కూడా దూరం అవుతుంది. మరోవైపు కడప జిల్లాకు చెందిన ఎంఎస్ రామిరెడ్డి (చైతన్య రావు) ఎంబీబీఎస్ చదువుతుంటాడు. అతడికి పెద్ద డాక్టర్ కావడం మీదే దృష్టి ఉంటుంది. కానీ కొడుకును రాజకీయ నేతగా చూడాలన్నది అతడి తండ్రి కల. కానీ తండ్రికి గూండాగా పేరుండడంతో.. రామిరెడ్డి రాజకీయాల్లోకి రావాలని చూసినా అడ్డంకులు తప్పవు. మరి అనుకోకుండా మిత్రులుగా మారిన కృష్ణమ నాయుడు-రామిరెడ్డి.. ఒకరికొకరు సహకారం అందించుకుంటూ రాజకీయాల్లో ఎలా ఎదిగారు.. సవాళ్లను ఎలా ఛేదించారు.. వీరి ప్రయాణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ఎలాంటి మలుపు తిప్పింది అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

ఒక ఎన్టీఆర్.. ఒక చంద్రబాబు నాయుడు.. ఒక వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. ఒక పరిటాల రవి.. ఒక వంగవీటి రాధా.. 70వ దశకం నుంచి ఓ పాతికేళ్ల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై అత్యంత ప్రభావం చూపిన నాయకుల జాబితా ఇది. వీళ్లందరి మీదా విడివిడిగా సినిమాలు చూశాం. ఎన్టీఆర్ మీద ఆయన తనయుడు బాలకృష్ణ ప్రధాన పాత్రలో 'యన్.టి.ఆర్' సినిమా తీశారు. వైఎస్ కథతో 'యాత్ర' సినిమా వచ్చింది. పరిటాల రవి మీద 'రక్త చరిత్ర'.. వంగవీటి రాధా మీద 'వంగవీటి' లాంటి చిత్రాలు వచ్చాయి. చంద్రబాబు మీద కూడా ఒక అన్ పాపులర్ సినిమా వచ్చింది. పైన చెప్పుకున్న కొన్ని సినిమాల్లో ఆయన పాత్రను కీలకంగా చూపించారు. ఐతే ఆయా నాయకుల కథలతో వచ్చిన సినిమాలు వారికి అనుకూలంగా.. వారి దృక్కోణంలోనే సాగాయి. వాటిలో ఆ నేతలను గొప్పగా చూపించి.. అవతలి నాయకులను కొంచెం తక్కువ చేసి చూపించడం చూశాం. అందుకే ఎవరికి అనుకూలంగా వాళ్ల సినిమాలు తీసుకున్నారంటూ వాటి మీద 'ప్రాపగండా' ముద్ర పడింది. అలా కాకుండా అందరి పాత్రలను వాస్తవానికి దగ్గరగా చూపిస్తూ.. అందరినీ ఎలివేట్ చేస్తూ.. సమతూకం పాటిస్తూ సాగిన సినిమా దాదాపుగా ఏదీ లేదనే చెప్పాలి. అలా అందరి పాత్రలను బ్యాలెన్స్ చేయడం అసాధ్యం అనే అనుకున్నారంతా! కానీ దేవా కట్టా అసాధ్యం అనుకున్న ఈ విషయాన్ని 'మయసభ'లో సుసాధ్యం చేసి చూపించాడు.'మయసభ'లో చూపించిందంతా కూడా నిజం అని చెప్పలేం.. ఎగ్జాజరేషన్లు లేవని కాదు.. ఈ టీం పొలిటికల్ కరెక్ట్‌నెస్ కోసం ప్రయత్నించలేదని కాదు. కానీ ఉన్నంతలో వాస్తవికంగా ఆయా నాయకుల జీవితాలను చూపిస్తూ.. సమతూకం పాటిస్తూ.. అదే సమయంలో వారి కథలను ఆసక్తికరంగా తెరపై ప్రెజెంట్ చేయడంలో దేవా కట్టా అండ్ కో విజయవంతం అయింది. ఇదొక కల్పిత కథ అని.. ఇందులోని పాత్రలను ఎవరినీ పోలినవి కాదని.. అలాంటి పోలికలేమైనా కనిపించినా అది కాకతాళీయమని.. రాజకీయ చిత్రాలకు వేసే డీఫాల్ట్ డిస్క్లైమర్ దీనికి కూడా వేశారు కానీ.. ఈ సిరీస్ టైటిల్ పక్కన కనిపించే క్యారికేచర్ రూపాలను చూస్తేనే ఏ ఇద్దరు నాయకుల కథ అన్నది అర్థమైపోతుంది. ఆది పినిశెట్టి చేసిన కృష్ణమనాయుడు పాత్ర చంద్రబాబు నాయుడిదైతే.. చైతన్యరావు పోషించిన ఎంఎస్ రామిరెడ్డి క్యారెక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఉద్దేశించింది. కళాశాల స్థాయి నుంచి మొదలుపెట్టి.. రాజకీయాల్లో మంత్రుల స్థాయికి ఎదిగే వరకు వీరి జీవితాలను ఈ సిరీస్ లో చూడొచ్చు. ఈ క్రమంలో ఇందిరా గాంధీ.. సంజయ్ గాంధీ.. నాదెండ్ల భాస్కర రావు.. ఎన్టీఆర్.. పరిటాల రవి.. వంగవీటి రాధా లాంటి ఆ తరం ముఖ్య రాజకీయ నేతలందరి పాత్రలు.. వారికి సంబంధించిన కీలక రాజకీయ పరిణామాలను ఇందులో చూస్తాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత కీలక పరిణామాలు.. అనూహ్యమైన మలుపులు చోటు చేసుకుందే 1970-2000 మధ్య. కొన్ని తరాలను ప్రభావితం చేసే స్థాయి నాయకులు తెరపైకి వచ్చింది కూడా ఆ కాలంలోనే. కాబట్టి నాటి రాజకీయ పరిణామాలను.. ఆ నాయకుల కథలను ఆసక్తికరంగా ప్రెజెంట్ చేసే ప్రయత్నం చేసింది దేవా కట్టా అండ్ కో. చంద్రబాబు.. వైఎస్ జీవితాలకు సంబంధించి జన బాహుళ్యంలో ప్రచారంలో ఉన్న విషయాలతో పాటు తెలియని సంగతులు.. అలాగే కొన్ని కల్పిత అంశాలను జోడించి ఆసక్తికర స్క్రీన్ ప్లేతో ఈ సిరీస్ ను నడిపించారు. అక్కడక్కడా కొన్ని సీన్లు కొంచెం నాటకీయంగా.. వాస్తవ విరుద్ధంగా అనిపించినా సరే.. డ్రామాను రక్తి కట్టించడంలో దేవా కట్టా అండ్ టీం విజయవంతం అయింది. తొమ్మిది ఎపిసోడ్లతో దాదాపు ఆరు గంటలకు పైగా నిడివితో సాగే సిరీస్ లో బోరింగ్ అని ఏ ఎపిసోడ్ అనిపించదు. ప్రతి ఎపిసోడ్ ఒక ఎత్తుగడతో మొదలై.. షార్ప్ ఎండింగ్ తో తర్వాతి ఎపిసోడ్ మీద క్యూరియాసిటీ పెంచేలా సాగుతాయి. తెలిసిన సన్నివేశాలను కూడా ఆసక్తిగా చూసేలా ప్రెజెంట్ చేశారు. తెలియని సీన్లు మరింత క్యూరియస్ గా అనిపిస్తాయి. కులం చుట్టూ తిరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయం గురించి చాలా ఓపెన్ గానే చర్చించారిందులో. ఈ విషయంలో ముసుగులో గుద్దులాట లాంటిదేమీ లేదు. కులం ప్రస్తావన లేని సీన్లు అరుదుగా కనిపిస్తాయి. డైలాగులు ఆశ్చర్యపరిచేలా.. హార్డ్ హిట్టింగ్ గా ఉన్నాయి. కృష్ణమ నాయుడు.. రామిరెడ్డిల కాలేజీ జీవితం వరకు సాగే సన్నివేశాలు కొంచెం అటు ఇటుగా అనిపించినా.. వారి రాజకీయ ప్రయాణం మొదలయ్యాక 'మయసభ'లో వేగం పెరుగుతుంది. ఇందిర చుట్టూ తిరిగిన ఢిల్లీ రాజకీయాలు.. ప్రభుత్వాలను నిలబెట్టడంలో- పడగొట్టడంలో ఆమె చాణక్యం.. ఆంధ్రప్రదేశ్ నాయకులతో ఇందిర-సంజయ్ గాంధీ ఆడుకున్న తీరును ఇందులో చాలా ఎఫెక్టివ్ గా చూపించారు. ఎమర్జెన్సీ సీన్లు మాత్రం కొంచెం అనాసక్తికరంగా అనిపిస్తాయి. చివరి రెండు మూడు ఎపిసోడ్లలో ఇంటెన్సిటీ పెరుగుతుంది. ఎన్టీఆర్ పాత్ర ప్రవేశంతో సిరీస్ రసవత్తరంగా మారుతుంది. ఆ పాత్ర చుట్టూ తిరిగే చివరి ఎపిసోడ్ 'మయసభ'కు హైలైట్. శ్రీకాంత్ అయ్యంగార్ చేసిన నాదెండ్ల భాస్కరరావు పాత్రను వినోదాత్మకంగా మలిచారు. ఇంటెన్స్ గా సాగే సిరీస్ లో అది కొంచెం రిలీఫ్ లాగా అనిపిస్తుంది. 'మయసభ'లా అంతా సూపర్ అని చెప్పలేం. కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. మిగతా పాత్రలు.. వాటి వ్యవహారాలు బాగున్నా.. పరిటాల రవి-వంగవీటి రాధాల చుట్టూ తిరిగే సన్నివేశాలు మాత్రం అంత ప్రభావవంతంగా లేవు. ఇక 'మయసభ'లో అక్కడక్కడా కొంచెం సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నారు. చంద్రబాబు-వైఎస్ మధ్య నిజంగా అంత స్నేహం.. సమన్వయం ఉండేదా.. ఇద్దరూ అంత గొప్ప వాళ్లా అనిపించేలా ఆ పాత్రలను తీర్చిదిద్దారు. ఐతే ఈ ప్రతికూలతలున్నప్పటికీ.. ఉన్నంతలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన నాయకులు.. అప్పటి కీలక పరిణామాల చుట్టూ ఎంతో ఆసక్తికరంగానే ఈ సిరీస్ సాగుతుంది. పొలిటికల్ డ్రామాలను ఇష్టపడేవారికి ఈ సిరీస్ నచ్చుతుంది.

## నటీనటులు:

'మయసభ'లో ప్రధాన పాత్రలు పోషించిన ఇద్దరు నటులూ పోటాపోటీగా నటించారు. ఆది పినిశెట్టి చంద్రబాబు పోలినట్లు కనిపించలేదు. హావభావాల్లో ఆయన్ని అనుకరించడానికీ ప్రయత్నించలేదు. కానీ చంద్రబాబు ఆలోచన విధానం ప్రతిబింబించేలా ఆ పాత్రను పోషించాడు. కానీ రాజకీయాల్లో ఎదగాలని తపించే యువకుడి పాత్రలో ఒదిగిపోయాడు. సిరీస్ ఆద్యంతం ఒక ఇంటెన్సిటీ మెయింటైన్ చేశాడు ఆది. ఇక చైతన్య రావుకు నటుడిగా ఇది కెరీర్ బెస్ట్ అని చెప్పొచ్చు. ట్రైలర్ చూస్తే ఇతను వైఎస్ పాత్రలో మెప్పించగలడా అని సందేహాలు కలిగాయి కానీ.. సిరీస్ లో మాత్రం అతను అంచనాలను మించిపోయాడు. వైఎస్ ను గుర్తుకు తెచ్చేలా నటించాడు. పాత్రలో పరిణామ క్రమాన్ని అతను తన నటనతో బాగా చూపించాడు. చివరి రెండు మూడు ఎపిసోడ్లలో చైతన్యరావు నటన మరింత మెప్పిస్తుంది. తమిళ అమ్మాయి తన్య రవిచంద్రన్ ఓ ముఖ్య పాత్రలో రాణించింది. ఎన్టీఆర్ పాత్రలో సాయికుమార్ అదరగొట్టాడు. ఇందిరా గాంధీగా దివ్య దత్తా లుక్ సరిపోనప్పటికీ.. ఆమె నటన మాత్రం బాగుంది. సంజయ్ గాంధీ పాత్రలో చేసిన నటుడూ ఆకట్టుకున్నాడు. శ్రీకాంత్ అయ్యంగార్.. రవీంద్ర విజయ్.. శత్రు.. వీళ్లంతా కూడా బాగా చేశారు. రామోజీ రావు పాత్రలో నాజర్ ఓకే అనిపించారు.

## సాంకేతిక వర్గం:

టెక్నికల్ గా 'మయసభ' ఉన్నత ప్రమాణాలతో తెరకెక్కింది. వెబ్ సిరీస్ అయినా సినిమాకు ఏమాత్రం తక్కువ కాని క్వాలిటీ కనిపిస్తుంది. ప్రతి ఎపిసోడ్లో భారీతనానికి లోటు లేదు. 70-80 దశకాల వాతావరణాన్ని చూపించడంలో శ్రమ తెరపై కనిపిస్తుంది. శక్తికాంత్ కార్తీక్ నేపథ్య సంగీతం ఆకట్టుకుంది. పాటలు అంతగా మెప్పించవు. సురేష్ రగుతు.. జ్ఞానశేఖర్ కలిసి అందించిన ఛాయాగ్రహణం చాలా బాగుంది. దేవా కట్టా రైటింగ్ సినిమాకు మేజర్ హైలైట్. వాస్తవ ఘటనలు.. కల్పిత అంశాలతో సిరీస్ చాలా ఇంట్రెస్టింగ్ గా నడిపించాడు. తన మాటలు తూటాల్లా పేలాయి. దేవా-కిరణ్ జై కుమార్ దర్శకత్వం కూడా ఆకట్టుకుంటుంది. ప్రతి ఎపిసోడ్ బోర్ కొట్టకుండా నడిపించారు. నడిపించారు. స్క్రీన్ ప్లే బాగా తీర్చిదిద్దుకున్నారు. టేకింగ్ కూడా ఇంట్రెస్టింగ్ గా సాగింది.

**చివరగా:**

**మయసభ..**

**మ్యాజిక్ చేసింది**

**రేటింగ్- 3/5**

## కిష్కిందపురి 'ఉండిపోవే నాతోనే'.. బెల్లంకొండ అనుపమ మెలోడీ ట్రాక్




మొదటి సినిమా నుంచి ఊహించిన ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో ఫోకస్ అవుతున్న హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా మంచి క్రేజ్ అందుకుంటున్న ఈ యువ హీరో ఈ మధ్య మరింత ప్రయోగాత్మకమైన కథలని సెలెక్ట్ చేసుకుంటున్నాడు. ఇక నెక్స్ట్ 'కిష్కిందపురి' సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమా హారర్ థ్రిల్లర్ జానర్లో తెరకెక్కుతోంది. సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్‌తో ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి రేకెత్తించింది. శ్రీనివాస్ మ్యాజికల్ పెర్ఫామెన్స్‌తో పాటు, విజువల్స్ కూడా అద్భుతంగా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన మొదటి సింగిల్ 'ఉండిపోవే నాతోనే' విడుదలైంది. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించగా, జావేద్ అలీ గానంలో వచ్చిన ఈ బీచ్ మెలడీ పాట ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకుంటోంది. రొమాంటిక్ మూడ్‌తో మెలోడీయస్‌గా సాగిపోతూనే, సాఫ్ట్ బీట్స్‌తో ఆహ్లాదపరుస్తోంది. పాటలోని లిరిక్స్, ట్యూన్, పిక్చరైజేషన్ అన్నీ కలిసొచ్చి పాటను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. ఇందులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకోగా, అనుపమ పరమేశ్వరన్ మరింత గ్లామర్‌గా కనిపించింది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ స్క్రీన్‌పై నిండుగా కనిపించింది. బీచ్ లొకేషన్స్‌లో, క్యూట్ గా కనబడే జంటని చూస్తుంటే మనమే ఆ క్షణాల్లో ఉన్నామన్న ఫీలింగ్ వస్తుంది. ఇక డ్యాన్స్ మూవ్స్ కూడా ఈ పాటకు స్పెషల్ హైలైట్‌గా నిలిచాయి. ఈ పాటతో సినిమాపై బజ్ మరింత పెరిగింది. దర్శకుడు కౌశిక్ పెగళ్లపాటి తన విజన్‌ను ఇప్పటికే గ్లింప్స్ ద్వారా ప్రూవ్ చేసుకున్నాడు. మరోవైపు నిర్మాత సహూ గరపాటి ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ విలువలు హై స్టాండర్డ్స్‌లో ఉండడం స్పష్టంగా కనిపిస్తుంది. 'ఉండిపోవే నాతోనే' పాట విడుదలైన కొద్ది గంటల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. మెలోడీ మాజిక్‌తో పాటు లీడ్స్ కెమిస్ట్రీ, బీచ్ విజువల్స్ ఇవన్నీ కలసి ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. పాటతో పాటుగా సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. యూత్ నుంచి ఫ్యామిలీ ఆడియన్స్ వరకు ఈ మెలడీకి మంచి స్పందన వస్తోంది. మొత్తానికి 'కిష్కిందాపురి' మూవీపై ఈ పాట మరోసారి హైప్ పెంచేసింది.

## ఆ రిగ్రెట్ అలానే ఉండిపోయింది



ఎవరికైనా ఫలానా పని చేయాలని, దాని ద్వారా గుర్తింపు తెచ్చుకోవాలని ఉంటుంది. అయితే కొంతమంది తమ డ్రీమ్ ను ఎలాగైనా నెరవేర్చుకుని మొదట్లో తప్పులు చేసినా దాన్ని సరిదిద్దుకుంటూ ఆఖరికి తాము అనుకున్నది సాధిస్తే మరికొందరు మాత్రం మొదట్లో జరిగిన తప్పుల వల్ల మళ్లీ వాటి జోలికి వెళ్లకుండా ఉంటారు. సెలబ్రిటీలు కూడా అందుకు అతీతులు కాదు. పవన్ కళ్యాణ్ కూడా డైరెక్షన్ విషయంలో ఇలానే చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ వైపు ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తునే, మరోవైపు తాను కమిట్ అయిన సినిమాలను పూర్తి చేస్తున్నారు. ప్రస్తుతం ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ ను పూర్తి చేసే పనిలో ఉన్న పవన్ త్వరలోనే ఆ సినిమాను పూర్తి చేయనున్నారు. రీసెంట్ గా హరిహర వీరమల్లు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన పవన్ ఆ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఇంట్రెస్టింగ్ మరియు ఆశ్చర్యకర విషయాలను వెల్లడించారు. ఇంటర్వ్యూలో భాగంగా ఏ డైరెక్టర్ తో పని చేయాలనుందని అడగ్గా, అలా పర్టిక్యులర్ గా ఒకరు లేరని చెప్పిన పవన్, తన సొంత డైరెక్షన్ లో తాను నటించాలనుకుంటున్నట్టు తెలిపారు. గతంలో తాను సినిమాకు దర్శకత్వం వహించానని, తర్వాత దాన్ని ఆపేశానని, ఆ విషయంలో మాత్రం తనకు రిగ్రెట్ అలానే ఉండిపోయిందని, ఫిల్మ్ మేకింగ్ పై తనకున్న ప్రేమ అలానే ఉండిపోయిందని, అందుకే దాన్ని మళ్లీ కంటిన్యూ చేసి, తన దర్శకత్వంలో తానే నటించాలనుకుంటున్నట్టు పవన్ తెలిపారు. అదే ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ తనకు ఎంతో మంది మంచి నటులతో కలిసి వర్క్ చేయాలనుందని, మరీ ముఖ్యంగా బాలీవుడ్ యాక్టర్ కే కే మీనన్ తో కలిసి పని చేయాలనుకుంటున్నట్టు ఆసక్తిని వ్యక్తం చేశారు పవన్. కేకే మీనన్ మంచి నటుడని చెప్పిన పవన్, ఏదొక రోజు అతనితో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోవడానికి ఎదురుచూస్తున్నట్టు చెప్పారు. ఆఖరిగా గూగుల్ లో మీ గురించి ఏం వెతికారు అని అడగ్గా, తన గురించి తాను గూగుల్ చేయడానికి భయపడతానని, అలా వెతకడం వల్ల మనం ఊహించని విషయాలు వెలుగులోకి వస్తాయని అందుకే తన గురించి తాను గూగుల్ చేసుకోనని చెప్పిన పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత మరే సినిమానూ కమిట్ అయింది లేదు. దీంతో పవన్ ఇక సినిమాలు చేస్తారా లేదా అని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు పవన్ ఇంటర్వ్యూలో చెప్పిన దాన్ని బట్టి చూస్తుంటే పవన్ కచ్చితంగా సినిమాల్లో కొనసాగుతారని, కాకపోతే ఇంతకు ముందులా వరుస పెట్టి సినిమాలు చేయలేరేమో అనే క్లారిటీ అయితే వచ్చేసింది. దీంతో పవన్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు.



## కూలీని కలవరపెడుతున్న 'నో కిడ్స్' నిబంధన.. నష్టం తప్పదా?




దీంతో పీవీఆర్ ఐనాక్స్ నిర్ణయంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో ఏ రేటెడ్ సినిమాలను ప్రదర్శించారు. ప్రముఖ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ , రజనీకాంత్ కాంబినేషన్లో వస్తున్న చిత్రం కూలీ. శృతిహాసన్, ఉపేంద్ర, సత్య రాజ్, అమీర్ ఖాన్, నాగార్జున తదితరులు కీలక పాత్రలు పోషిస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన 'వార్ 2' మూవీకి పోటీగా విడుదల కాబోతోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన ట్రైలర్ అంచనాలు భారీగా పెంచేసింది. దీనికి తోడు ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఆ ఈవెంట్స్ లో సెలబ్రిటీలు మాట్లాడిన మాటలు అన్నీ కూడా సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ మాస్ యాక్షన్ పర్ఫామెన్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. అంతేకాదు ఇందులో నాగార్జున విలన్ పాత్ర పోషిస్తుండడంతో అంచనాలు పీక్స్ కి వెళ్ళిపోయాయని చెప్పాలి. ఇదిలా ఉండగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ సినిమాకి సెన్సార్ బోర్డు ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అయితే ఇప్పుడు అదే సర్టిఫికెట్ ఈ సినిమాకి తలనొప్పిగా మారిందని సమాచారం. ఈ సినిమాకి ఏ సర్టిఫికెట్ జారీ చేయడంతో పిల్లలు ఈ సినిమా చూడకూడదు అనే నిబంధన ఉంది అని అర్థమైపోతుంది. దీనికి తోడు పీవీఆర్ ఐనాక్స్, ఏజిఎస్ లాంటి మల్టీప్లెక్స్ థియేటర్స్ కూడా 18 ఏళ్ల లోపు పిల్లలను ఈ సినిమాకు తీసుకురావద్దు అని ప్రత్యేక ప్రకటనలు ఇవ్వడం.. ఇప్పుడు రజనీకాంత్ అభిమానులను కలవరపెడుతోంది. ముఖ్యంగా పిల్లల్ని థియేటర్లలోకి అనుమతించడం సాధ్యం కాదు అని స్పష్టం చేయడంతో అటు టీనేజ్ అభిమానులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఇప్పుడు పీవీఆర్ ఐనాక్స్ దేశవ్యాప్తంగా ఈ నిబంధనను అమలు చేయబోతోంది. దీంతో పీవీఆర్ ఐనాక్స్ నిర్ణయంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో ఏ రేటెడ్ సినిమాలను ప్రదర్శించారు. అప్పుడు ఇవ్వని ఈ 'నో కిడ్స్' నిబంధన రజనీకాంత్ కూలీ సినిమాకే ఎందుకు ఇస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో.. సింపుల్ గా ఒకే పదం వినిపిస్తోంది. సాధారణంగా రజనీకాంత్ సినిమా అంటేనే చిన్నా పెద్ద తేడా లేకుండా తండోపతండాలుగా థియేటర్ కి తరలివస్తారు. ఆ సమయంలో చిన్నపిల్లలకు ఇబ్బంది కలుగుతుంది. పైగా వారిని వెనక్కి పంపించడం మరింత తలనొప్పిగా మారుతుంది. అదేదో ముందే చెబితే ఏ గొడవ ఉండదని ఇలా ప్రకటన ఇస్తున్నారు అని కూడా మరి కొంతమంది క్లారిటీ ఇస్తున్నారు. ఏది ఏమైనా 18 సంవత్సరాల లోపు పిల్లలకి ఈ సినిమాను మల్టీప్లెక్స్ థియేటర్లలో చూసే ఆస్కారం పూర్తిగా లేదని చెప్పవచ్చు. ఇక సింగిల్ స్క్రీన్లు వెతుక్కోవడం తప్ప వీరికి వేరే మార్గం కూడా లేదు అని చెప్పవచ్చు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.